www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | గురువారం 20,ఆగస్టు, 2026

# కాంతారావుతో కయ్యం
# కాంగ్రెస్ ఖేల్ ఖతం




7 లో..

- పినపాకలో హస్తానికి పరాభవం
- లైంగిక వేధింపు కేసులో రేగాకు ఊరట
- సాక్ష్యాలు లేవంటూ కేసు కొట్టివేత
- కోర్టు తీర్పు నేపథ్యంలో కక్ష సాధింపుకు బ్రేక్
- పొలిటికల్ “వార్” లో హస్తం “బేజార్”
- న్యాయమే గెలిచిందంటున్న బి ఆర్ ఎస్
- కుట్రపూరితమైన చర్యలకు చెంప దెబ్బ

కాంగ్రెస్ రాజకీయ వ్యూహం బెడిసి కొట్టింది. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యం గా చేసుకుని లైంగిక వేధింపులు పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆడిన కపట నాటకాలకు కోర్టు తీర్పు ఒక గుణపాఠంగా నిలిచిందని బి ఆర్ఎస్ పార్టీ ఎద్దేవ చేస్తుంది . కుట్ర పూరిత రాజకీయాలతో కాంతారావు తో కయ్యానికి దిగిన కాంగ్రెస్ కు దిమ్మ తిరిగేలా వచ్చిన కోర్టు తీర్పు నేపథ్యంలో భవిష్యత్తులో రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలకు తావు లేదనే విషయాన్ని న్యాయస్థానం స్పష్టం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పినపాక లో రేగా కాంతారావు దూకుడును నియంత్రించే దిశగా హస్తం పార్టీ రచించిన వ్యూహం సక్సెస్ కాకపోవడమే కాకుండా సాక్షాత్తు కోర్టు రేగా కు క్లీన్ చిట్ ఇచ్చిన నేపథ్యంలో పినపాక రాజకీయాల్లో కారు పార్టీకి మనోధైర్యాన్ని చేకూర్చినట్లు చెప్పవచ్చు

నివాస్ బట్టు

## దేశ ఇంధన భద్రతకు బొగ్గుతో పాటు పునరుత్పాదక విద్యుత్ లో కూడా సింగరేణి కృషి

- రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడానికి రాష్ట్ర జెన్ కో, ట్రాన్స్ కో కలిసి సమష్టిగా ముందుకు
- మరో నాలుగు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్తుకు డిమాండ్ ఉండొచ్చు
- కనుక దేశ ఇంధన భద్రతకు అధిక మొత్తంలో బొగ్గు అందించడానికి సింగరేణి ప్రణాళికలు
- ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్ పో గోష్టి లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి




2లో

**కొత్తగూడెం సింగరేణి , ఆగస్టు 19( భద్రాద్రిన్యూస్ ):**
రాష్ట్ర దేశ ఇంధన భద్రతకు సింగరేణి సంస్థ తగినంత బొగ్గును అందించడంతో పాటు పునరుత్పాతక విద్యుత్తు రంగంలో కూడా తన వంతు కృషి చేస్తుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్ లో జరుగుతున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్ పో..

## డ్రైనేజీ నీళ్లు ఇళ్లలోకి..

పట్టించుకోని అధికారులు,

ప్రజాప్రతినిధులు
హరియాతండలో రెండేళ్ల క్రితం నిర్మించిన కాలువతో ప్రజలకు తప్పని ఇబ్బందులు

**కొత్తగూడెం అర్బన్ ,ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):**
లక్ష్మీదేవిపల్లి మండలం హరియాతండ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, హరియాతండ గ్రామ పంచాయతీలో మాత్రం డ్రైనేజీ సమస్య ప్రజలను...



3లో

# దేశీ శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్ల పంపిణీ

**గోల్డ్ మెడల్ సాధించిన చర్లకు చెందిన గూడపాటి విజయభాస్కర్**

**భద్రాద్రి జిల్లా :**

శిక్షణ పూర్తి చేసిన ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ అందజేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన 38 మంది శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల ప్రభావాల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా అపరాలు, కూరగాయల సాగు వైపు రైతులను మళ్లించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, దేశీ శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లు కృషి చేయాలని అన్నారు. రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యవంతం చేయాలని సూచించారు.

దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. గోల్డ్ మెడల్ సాధించిన గూడపాటి విజయ భాస్కర్ (చర్ల), సిల్వర్ మెడల్ సాధించిన ఆనంగి కళ్యాణ్ (చంద్రుగొండ), బ్రాంజ్ మెడల్ సాధించిన



ఆవుల శివ ప్రసాద్ (చర్ల), కంటే శివరామకృష్ణ (గౌరిదేవిపేట)లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులను ఆరుతడి పంటలు, అపరాలు, కూరగాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తూ వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు




నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.డేవిడ్ జయపాల్ రావు (రిటైర్డ్ ఏడిఏ) దేశీ శిక్షణకు సంబంధించిన అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఇంధన భద్రతకు బొగ్గుతో పాటు పునరుత్పాదక విద్యుత్ లో కూడా సింగరేణి కృషి

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన భారత ఇంధన భద్రత విద్యుత్ ఉత్పత్తి అనే గోష్టిలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దశాబ్దాల కాలంగా దేశ ఇంధన అవసరాలకు తనవంతుగా బొగ్గు అందిస్తూ వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడానికి రాష్ట్ర జెన్ కో మరియు ట్రాన్స్ కో కలిసి సమష్టిగా కృషి చేస్తుందన్నారు.




సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ మరియు క్రిటికల్ మినరల్ రంగంలోకి కూడా ప్రవేశించిందని, అయినప్పటికీ దేశంలో బొగ్గు ఆధారిత విద్యుత్తు ఉత్పత్తికి మరో నాలుగు దశాబ్దాల పాటు డిమాండ్ ఉండే అవకాశం ఉందన్నారు. కనుక సింగరేణి సంస్థ రానున్న కాలంలో బొగ్గు ఉత్పత్తి పెంచడానికి కృషి చేస్తుందని అలాగే పునరుత్పాతక ఇంధన రంగంలో కూడా తన వంతు బాధ్యత నిర్వహిస్తుందని తెలిపారు. ఈ చర్చ గోష్టికి ప్రొఫెసర్ పవన్ కుమార్ పరనంది సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ ఎనర్జీ సమ్మిట్ కు తెలంగాణ ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ హాజరుకాగా... ప్యానెల్ డిస్కషన్ లో సింగరేణి ఛైర్మన్ తో పాటు తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ సీఎండీ డాక్టర్ ఎస్. హరీష్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ సౌత్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ శర్మ, గ్రిడ్ కో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ శ్రీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్ ఘడ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ ఎండీ సంజీవ్ కుమార్ కటియార్ తదితరులు పాల్గొన్నారు.

## (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సురేష్



**జూలూరుపాడు/ భద్రాద్రి న్యూస్ ) ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పి ఆర్ సి ని ఆరు నెలల్లోనే ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు సిపిఎస్ రద్దు చేయడం గాని, పి ఆర్ సి ని ప్రకటించడం కానీ చెయ్యకపోగా పెండింగ్ లో ఉంచి ఉపాధ్యాయులకు రావాల్సిన ఏరియర్స్ ని కూడా ఇవ్వని పరిస్థితి ఉందని, ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) జిల్లా అధ్యక్షులు ఙ. సురేష్ గారు డిమాండ్ చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడ్ మండల క్యాంపైన్ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలు, జిల్లాలు ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రాలు ధర్నాలు చేయడం జరిగింది మరియు ఆగస్టు 1న రాష్ట్ర ధర్నాకు ఉప్పెనలాగా వచ్చి ఉపాధ్యాయులు వారి సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందని సమస్యలు పరిష్కరించ లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు మరియు వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలని మిగతా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు శివరామకృష్ణ, ఎన్ కృష్ణ, బి.కృష్ణ, సీతారాములు, బాబురావు పాల్గొన్నారు

# ఫోటోగ్రాఫర్ల దినోత్సవ వేడుకలు.. జెండా ఆవిష్కరణ



**ఫోటోగ్రాఫర్ల యూనియన్‌కు నూతన కార్యవర్గం**

**యూనియన్ జెండా ఆవిష్కరణ**

**ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్**

**భద్రాద్రి న్యూస్ ఆగస్టు 19,-- వెంకటాపురం:**

వెంకటాపురం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి, ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. క్షణాలను కెమెరాలో బంధించి, వాటిని శాశ్వత జ్ఞాపకాలుగా నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటాపురం, వాజేడు మండలాల ఫోటోగ్రాఫర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా సదాశివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కుప్ప సాంబశివరావు ఎన్నికయ్యారు. ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం అండగా నిలిచి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి, వృత్తిపరంగా మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కెమెరా కంటితో సమాజంలోని ప్రతి ముఖ్య ఘట్టాన్ని చిత్రీకరిస్తూ, విలువైన క్షణాలను శాశ్వత జ్ఞాపకాలుగా నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలు ఎంతో ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు ఘన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చిట్యాల రవి, ఆనంద్, రంజిత్, చంద్రకళ తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## వైరా లో ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ మేళా

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 19( భద్రాద్రిన్యూస్ ):-**

వైరా పరిసర ప్రాంత విద్యార్థులకు మరియు నిరుద్యోగ అభ్యర్థులకు ఈనెల 22న ఉదయం 11.00గం.లకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,ఖమ్మం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరా నందు ఎంప్లాయ్ య్ మెంట్ కార్డు రిజి స్ట్రేషన్ మేళా , కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఖమ్మం జిల్లా ఉపాధి కల్పనాధికారిణి అధికారి యన్ .మాధవి తెలియజేశారు. ప్రస్తుతం ఎంప్లాయ్ మెంట్ కార్డు కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్లైన్ విధానంలోనే జరుగుతున్నప్పటికీ, వైరా మరియు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరాలో తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్, కుల ధ్రువీకరణపత్రంతో నేరుగా హాజరై మాన్యువల్గా దరఖాస్తు ఫారం నింపవచ్చు. అనంతరం వారి వివరాలను ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా నమోదు చేసి ఎంప్లాయ్ మెంట్ కార్డు పొందే విధంగా అవసరమైన సహాయం అందించబడుతుంది. అంతేకాక ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యలో ఏ కోర్సులను ఎంచుకోవాలి, వివిధ కెరీర్ అవకాశాలు, మరియు భవిష్యత్ ప్రణాళిక ఉద్యోగ మేళాలు, శిక్షణా కార్యక్రమాలు అనే అంశాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరా విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున వైరా మరియు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి, ఖమ్మం కోరారు.

భద్రాద్రి న్యూస్

గురువారం 20,ఆగస్టు, 2026

## దేశీ కోర్సు లో వెండి పథకం సాధించిన ఆనంగి కళ్యాణ్




**చంద్రుగొండ/జూలూరుపాడు(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్వహించిన డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ కోర్సులో చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన ఆనంగి కళ్యాణ్ ఉత్తీర్ణత సాధించి వెండి పథకం సాధించాడు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రైతు వేదిక నందు దేశీ కోర్సులో సాధించిన వారికి పథకాలు బహుకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ అంకిత్ పాల్గొని సాధించిన వారికి పథకాలు అందించి మాట్లాడుతూ రైతులు కి ఎలినో ప్రభావం పై గొప్పంగా వివరించి ఆరుతడి పంటలపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి అని సూచించారు. సరైన పద్ధతులను అవలంబిస్తే రైతులు ఆర్థికంగా మెరుగుపడతారని తెలిపారు. ఆనంగి కళ్యాణ్ వెండి పతకము సాధించటం పై గ్రామస్తులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఏ వో బాబురావు ఇల్లందు ఏడిఏ లాల్చంద్ భద్రాచలం ఏడిఏ సుధాకర్ రావు డిసి ఫెసిలిటీ డేవిడ్ జైపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద గిరిజన విద్యార్థులకు నదీమ్ చేయూత

### 20 మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగుల పంపిణీ



**బూర్గంపాడు,ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్) :**
బత్తుల నగర్ మండల పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు దాత నదీమ్ ఆర్థిక సహకారంతో పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. రూప్లా నాయక్ అధ్యక్షతన, టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 20 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.దవిద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి అండగా నిలిచిన దాత నదీమ్ గారిని ఈ సందర్భంగా నిర్వాహకులు అభినందించారు. నిరుపేద, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూప్లా నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్నపాటి సహాయం కూడా వారి చదువులో ఎంతో ఉపయోగపడుతుందని, పేద విద్యార్థుల విద్యకు చేయూత అందించేందుకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన కుంజ సీతమ్మ

**దుమ్ముగూడెం, భద్రాద్రి న్యూస్ ఆగస్టు 19**



దుమ్ముగూడెం మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన కుంజా సీతమ్మ(50) కూలీ పనుల నిమిత్తం పాత మారేడుబాక గ్రామంలోని ఓ రైతు పొలంలో నాట్లు వేయడానికి వెళ్లింది. శుక్రవారం నారు కట్టలు కడుతున్న సమయంలో బురద నీటిలో దాగి ఉన్న గుర్తు తెలియని పాము ఆమె కుడి కాలిపై కాటు వేసింది. పాము కాటు వేసిన వెంటనే సీతమ్మ కేకలు వేయడంతో అక్కడే ఉన్న రైతు వెంటనే స్పందించాడు.ఆలస్యం చేయకుండా సీతమ్మను దగ్గరలో ఉన్న నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాడు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యురాలు డాక్టర్ పావని రెడ్డి పరిస్థితిని పరిశీలించి వెంటనే యాంటీ స్నేక్ వీనం(ూూం) ఇంజెక్షన్ ఇచ్చి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరింత చికిత్స అందించారు. సకాలంలో చికిత్స అందడంతో ప్రస్తుతం సీతమ్మ ప్రాణాపాయం నుంచి బయటపడిందని, ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు పాములు, ఇతర కీటకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాము కాటు తగిలిన వెంటనే భయపడకుండా, కట్టు కట్టకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సలహా ఇచ్చారు.

# డ్రైనేజీ నీళ్లు ఇళ్లలోకి..

### పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
### హరియాతండలో రెండేళ్ల క్రితం నిర్మించిన కాలువతో ప్రజలకు తప్పని ఇబ్బందులు





**కొత్తగూడెం అర్బన్ ,ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):**
లక్ష్మీదేవిపల్లి మండలం హరియాతండ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, హరియాతండ గ్రామపంచాయతీలో మాత్రం డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. నిన్న కాక మొన్ననే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నాం.. కానీ గ్రామంలో కనీస డ్రైనేజీ సౌకర్యం లేక మురుగు నీరు ఇళ్లలోకి వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హరియాతండ గ్రామపంచాయతీలో లావుడ్య బదియా ఇంటి సమీపంలో సుమారు రెండేళ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువ ప్రస్తుతం ప్రజలకు ఇబ్బందిగా మారింది. కాలువకు రెండు వైపులా ఎత్తైన ప్రదేశాలు ఉండగా, మధ్యలో సరైన డౌన్‌ఫాల్, నీటి ప్రవాహ మార్గం ఏర్పాటు చేయకపోవడంతో సైడ్ కాలువల్లోని నీరు ముందుకు వెళ్లకుండా ఇళ్ల వైపు చేరుతోంది. వర్షాలు వచ్చిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి మురుగు నీరు ఇళ్లలోకి చొరబడుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడంతో సమస్యకు పరిష్కారం లభించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ప్రశ్నలు ఇవే..**

రెండేళ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీకి ఇప్పటివరకు సరైన నీటి ప్రవాహం ఎందుకు కల్పించలేదు? నిర్మాణ సమయంలో సాంకేతిక నిపుణులు పరిశీలించలేదా? ప్రజల ఇళ్లలోకి మురుగు నీరు వస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదు? సమస్య పరిష్కారానికి ఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలి?

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించడం మాత్రమే కాదు.. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించి, వారు గౌరవంగా జీవించేలా చూడటమే నిజమైన ప్రజా పాలన అని గ్రామస్థులు అంటున్నారు.

హరియాతండ డ్రైనేజీ సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, సాంకేతికంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలను కొనసాగించాలి



**చర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా.. తహసీల్దార్‌కు వినతిపత్రం**

**పేదల సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలి: బీఆర్ఎస్ నాయకులు**

**చర్ల, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):**
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం చర్ల తహసీల్దార్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు.

రావులపల్లి రాంప్రసాద్, దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తున్న రైతు బీమా పథకాన్ని కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని కోరారు.

పథకాలకు అర్హత ఉన్నప్పటికీ లబ్ధి పొందని వారికి పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలను నిర్వీర్యం చేయకుండా సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. పేదల సంక్షేమం, ఆడబిడ్డల భవిష్యత్తు, రైతుల భద్రత కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ అయినవోలు పవన్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు తోటపల్లి మాధవరావు, పెద్ద బుజ్జి, గొర్ల రాజబాబు, జోగిరాజు, కుదునూరు రాము, దినసరపు భాస్కర్‌రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, కొంబత్తిని రాము, బొజ్జ సాయి ప్రణయ్ (బాచి), అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కుప్పాల సౌజన్య, బేతంచర్ల నర్సవేణి, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్ద ముసీలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, కట్టం కన్నారావు, కారం కన్నారావు, సాదిక్, తెల్లం లక్ష్మీనారాయణ, సింగ సంతోష్, పాసిగంటి సంతోష్, సంతపూరి సతీష్, సృజన్, కుక్కడపు సాయి, మామిడి రాజు, తడికల చంద్రశేఖర్, కొంగూరి సోమరాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్రతో పాటు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):-**
2వ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని 6 డి ఎ లను విడుదల చేయాలని సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని జీవో 25ని సవరించాలని,తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలనిదన్యూఇఎక్స్ఎస్ ను సక్రమంగా అమలుచేయాలని, పెండింగ్ సమస్యలను అన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఈరోజు , వైరా మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వైరా లో 3 కాంప్లెక్స్ ల ఉమ్మడి కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ... ఆగస్టు 27 న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన తెలియజేయాలని

సెప్టెంబర్ 10న ఛలో హైద్రాబాద్ మహాధర్నా కు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది

కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి. మాధవరావు, డి .సత్యనారాయణ వివిధ సంఘాల బాధ్యులు వెలిశెట్టి నరసింహారావు ,పెనుగొండ ఉపేంద్రరావు, పొట్ట బత్తిని వెంకటేశ్వర్లు చారుగుండ్ల కరుణాకర్ తదితరులు పాల్గొనినారుల

## పీడీఎస్ బియాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్

**పోలీస్ కమిషనర్**
**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):-**
పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం, అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న కాజా రామారావు ఏ జయంతి రామారావుపై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిందితుడు కాజా రామారావు రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించేలా లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేసి బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయిస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 28 నుంచి మే 26 వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత , ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ , తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కేసులు నిందితుడిపై 2024లో



కూడా ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి మరో రెండు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తన అక్రమ కార్యకలాపాలను మార్చుకోకుండా కొనసాగించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం కాజా రామారావును బుధవారం అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## “నేనున్నా” అంటూ నామ ఆత్మీయ పరామర్శలు

### ఏన్కూరు మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 19( భద్రాద్రిన్యూస్ ):**
ఏన్కూర్ మండలంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు “నేనున్నా” అంటూ భరోసా కల్పిస్తూ బుధవారం పలు కుటుంబాలను పరామర్శించారు. మొదటగా ఏన్కూర్ వాస్తవ్యులు దుగ్గిరాల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు అలానే రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం టీఎల్‌పేట గ్రామానికి చేరుకున్న నామ, టీడీపీ సీనియర్ నేత కళ్యాణపు వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ తర్వాత బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నామ వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లకావత్ గిరిబాబు, మనీషా లక్ష్మీ మదన్ లాల్, మోరంపూడి ప్రసాద్ రావు, మాజీ జెడ్పిటిసి శ్యామల, రామారావు, నామ వెంకటేశ్వరరావు, మదినేని అశోక్, బుగ్గినేని వెంకటేశ్వరరావు, మల్లెంపాటి మాధవరావు, వేముల రమేష్, పూర్ణకంటి నాగరాజు, తాళ్లూరి అప్పారావు, తాళ్లూరి నరసింహారావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నామ పర్యటనతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం





**కొత్తగూడెం, పాల్వంచ లో పర్యటించిన మాజీ ఎంపీ నామ**
**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):-**
బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నామ పర్యటనతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల్లోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు . నామను కలిసేందుకు వచ్చిన పార్టీ శ్రేణులతో కొత్తగూడెం ప్రాంతంలో సందడి నెలకొంది. నామ పర్యటనలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో నామ ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమ్మిని రామయ్య మనవడు అర్తిమల్ల శ్రీకాంత్ వివాహం గురువారం జరగనున్న నేపథ్యంలో వారి స్వగృహానికి వెళ్లి పెళ్లికుమారుడిని నామ ఆశీర్వదించారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదే గ్రామంలో ఇటీవల లింగం ప్రమీల మృతి చెందగా, నామ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమీల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టసుఖాల్లో ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని నామ భరోసా ఇచ్చారు. నామ పర్యటనలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్త వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మంతపురి రాజ్ గౌడ్, కొట్టె వెంకటేశ్వర్లు, సంకుబాపన అనుదీప్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, దామోదర్, కార్పొరేటర్ సింధు తపస్వి, రమణ మూర్తి నాయుడు, అన్వర్, తెలంగాణ సురేష్, కనగాల అనంత రాములు, ఎన్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, చల్లగుండ్ల రత్నబాయి, రాజేష్, తాటికొండ రామారావు, కొత్త కృష్ణ, ఆర్.వి చౌదరి, అఖిల్ మహర్షి, గౌతమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి

**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):**
ఖమ్మం నగరంలోని జయనగర్ కాలనీ, రోడ్ నంబర్లు 11, 13 వద్ద నూతనంగా నిర్మించిన పొట్టిడి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ నిర్వాహకుడు పొట్టిడి శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నివాస సముదాయంలోని కుటుంబాలన్నీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి--సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పోగు



నాగేశ్వరరావు, బొట్టు కొండలు, ఎల్ఐసీ కొండలరావు, మందడపు శంకర్,వడాల రామ్మూర్తి, గొంది ఉపేందర్‌రావు, బొట్టు వెంకటరామారావు, ముడిగె రమేష్, మండ నాగేశ్వరరావు, పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తలు, అపార్ట్‌మెంట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బొమ్మ సత్య ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన రెవిన్యూ మంత్రి మరియు మాజీ ఎంపీ

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):-**



యువకిశోరం, సౌమ్యుడు, యువతకు స్ఫూర్తి, అందరికీ ఆప్త మిత్రుడు, బొమ్మా విద్యాసంస్థల వైస్ చైర్మన్... బొమ్మ రాజేశ్వరరావు ఏకైక కుమారుడు, బొమ్మ సత్య ప్రసాద్ చిన్న వయస్సులోనే ఆకస్మిక మరణం ఖమ్మం జిల్లా ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే.... రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు, పాలేరు శాసన సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు ఈ రోజు బుధవారం, ఖమ్మం ముస్తఫా నగర్ లోగల వారి స్వగృహానికి వచ్చి తల్లిదండ్రులు బొమ్మ రాజేశ్వరరావు లక్ష్మీరాజ్యం, మరియు భార్య బొమ్మా అనూష, కుమార్తెలు గాయత్రీగ్రీష్మ, సుదీక్ష లను పరామర్శించారు, బొమ్మ సత్యప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేసినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సత్య ప్రసాద్ ఆకస్మిక మరణం విద్యా రంగానికి, ముఖ్యంగా యువతకు తీరని లోటుని, నాకు మంచి ఆప్తుడు అని, కొనియాడినారు. ఈ కుటుంబానికి అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా నాకు సమాచారం ఇస్తే వెంటనే స్పందిస్తానన్నారు. ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... డైమండ్ లాటి వ్యక్తిని కోల్పోయామని... సత్య ప్రసాద్ లేని లోతుతిర్చలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్స్ మండడపు మనోహర్, మగ్బుల్, దొడ్డ అశోక్ తుంబురి దయాకర్ రెడ్డి, 18 డివిజన్ కాంగ్రెస్ మరియు బి ఆర్ఎస్ నాయకులు, బిల్డర్ దోసపాటి ప్రవీణ్, బొమ్మ మాధవి కుటుంబసభులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం కల్పించాలి

**ఆధునిక పరికరాల కొనుగోలుకు రాయితీలు ఇవ్వాలి.. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఘనంగా వేడుకలు.. ఫోటోగ్రఫీ జెండా ఆవిష్కరించిన సీఐ రాజువర్మ**

**చర్ల, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):**





ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లు, చిన్నా, మధ్యతరహా ఫోటో స్టూడియోల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆధునిక కెమెరాలు, లెన్సులు, లైటింగ్ పరికరాలు, ఇతర సాంకేతిక సామగ్రి కొనుగోలుకు రాయితీలు కల్పించాలని, ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత కల్పించి, వారి ఆర్థిక భరోసాకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చర్ల పోలీస్‌స్టేషన్ సమీపంలోని అమ్మ ఫోటో స్టూడియోలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి బొల్లె సందీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చర్ల సీఐ రాజువర్మ ముఖ్య అతిథిగా హాజరై ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెమెరా సాంకేతికత అభివృద్ధికి విశేష కృషి చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఫోటోగ్రఫీ రంగంలో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. ఫోటోగ్రాఫర్లకు సీఐ రాజువర్మ అభినందనలు ఈ సందర్భంగా సీఐ రాజువర్మ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను కెమెరాలో బంధించి భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సాంకేతికత రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఫోటోగ్రాఫర్లు కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వృత్తిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

ఫోటో అంటే ఓ జ్ఞాపకం.. చరిత్రకు సాక్ష్యం

అసోసియేషన్ అధ్యక్షుడు తాండవ రాయుడు మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఉపాధి కోసం చేసే వృత్తి మాత్రమే కాదని, కాలాన్ని, చరిత్రను భద్రపరిచే గొప్ప కళ అని అన్నారు. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అనేక ముఖ్యమైన సంఘటనలకు ఫోటోగ్రాఫర్లు సాక్షులుగా నిలుస్తున్నారని తెలిపారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇర్ప తిరుపతిరావు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక సాంకేతిక మార్పులు చోటుచేసుకున్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఫోటోగ్రాఫర్లు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, గ్రామపంచాయతీ ఈవో బానోతు రాంబాబు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇర్ప తిరుపతిరావు, కార్యదర్శి బొల్లె సందీప్, ట్రెజరర్ పోలూరి సతీష్‌తో పాటు వీరన్న, మచ్చ రాజా, ముక్కల శివ, సిరిపురపు మహేష్, యాలం రమేష్, హేలేష్, పవన్, ప్రవీణ్ సాంబ, రమేష్, తిలక్, ప్రదీప్, పాయల నాగరాజు, కోరం వేణు, శ్రావణ్‌కుమార్, ఋషికుమార్, బొబ్బిలిపాటి రవికిరణ్, ఇందుల శివకుమార్ తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# నకిలీ ST సర్టిఫికెట్లతో ఆదివాసీ హక్కులకు తీవ్ర అన్యాయం

**నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలి**

**నకిలీ సర్టిఫికెట్ల జారీకి బాధ్యులపై కఠిన చర్యలు**

**ఆదివాసీ యువతకు విద్య, ఉద్యోగం,రాజకీయ రంగాల్లో రాజ్యాంగ రిజర్వేషన్ హక్కులను కాపాడాలి**



**భద్రాద్రి న్యూస్ -- ఆగస్టు 19,వెంకటాపురం:**

నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలను గుర్తించి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ పరిధిలోని ఆదివాసీ తెగలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిని గుర్తించి రద్దు చేయాలని కోరారు. నకిలీ ధ్రువీకరణ పత్రాల కారణంగా నిజమైన ఆదివాసీ అభ్యర్థులకు ఉద్యోగ, విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నకిలీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పొందిన ఉద్యోగాలు, విద్యా ప్రవేశాలు, రిజర్వేషన్ ప్రయోజనాలను నిబంధనల ప్రకారం సమీక్షించాలని కోరారు. నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ల జారీకి బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజమైన ఆదివాసీ/ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా కుల ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా, కఠినంగా అమలు చేయాలని అన్నారు. ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట కాలపరిమితిలో విచారించి, అర్హత లేని ధ్రువీకరణ పత్రాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టి, ఆదివాసీ యువతకు విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు, తాటి రాంబాబు, కేక్కెం శ్యామ్, నాగేష్, కుంజ రమేష్, సంతోష్, బాడిశ నరసింహారావు, కోర్స నరసింహారావు, కోర్స అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులను కాలరాయొద్దు.. పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పెండింగ్ డీఏలు విడుదల చేయాలి.. పీఆర్సీ వెంటనే అమలు చేయాలి**

**సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలి**

**వాజేడు ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):**



ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల హక్కులు, డిమాండ్లపై కాలయాపన చేయడం సరికాదని వారు మండిపడ్డారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

ముఖ్యంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు న్యాయంగా అందాల్సిన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని కోరారు. వేతనాలు, భత్యాలు, పెన్షన్ వంటి అంశాలను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు ప్రభుత్వ పాలనకు వెన్నెముకగా పనిచేస్తున్నారని, ప్రజలకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల హక్కులను విస్మరించడం ఎంతమాత్రం సమంజసం కాదని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తున్నప్పటికీ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం బాధాకరమన్నారు. అలాగే జీపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల ఖాతాలకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కొరత, పని ఒత్తిడి, ఇతర సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని వారికి న్యాయం చేయాలని నాయకులు కోరారు. దీర్ఘకాలంగా అనిశ్చితిలో ఉన్న ఉద్యోగుల భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారి సేవలకు తగిన భద్రత, హక్కులు కల్పించాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా సంక్షేమం గురించి మాట్లాడటం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని నాయకులు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక, సర్వీస్ ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సహనాన్ని పరీక్షించకుండా ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించి పెండింగ్ డిమాండ్లన్నింటినీ దశలవారీగా పరిష్కరించాలని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, హక్కుల సాధన కోసం ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తాయని నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను కాలరాసే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు సర్వేశ్వరరావు, పెద్ద వెంకటేశ్వర్లు, శంకర్, గణేష్, సమత, సామ్రాజ్యం, వాశిష్, మంగమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సీఎం అవ్వగానే కొమ్ములు వచ్చాయా?



కొండా సుస్మిత పటేల్

(భద్రాద్రి న్యూస్):

వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలో మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వేడుకల సందర్భంగా సుస్మితా పటేల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పై తీవ్రవాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు పరకాల ప్రజలకు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎవరో తెలియదని ప్రజలకు కొండా దంపతులే పరిచయం చేశారని, అదేవిధంగా మొదట రేవంత్ రెడ్డికి పిసిసి ఇవ్వాలని కోరింది కూడా కొండా దంపతులేనని నేడు వారిని విస్మరించడం ముఖ్యమంత్రి కి తగదని అన్నారు. కొండా ఇలా కాలోకి వచ్చి తమ కుటుంబం పై రేవంత్ రెడ్డి తనకు ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడుతున్నారని అది తగదని అన్నారు.ఇప్పుడు ముఖ్యమంత్రి కాగానే తనకు కొమ్ములు వచ్చాయా లేదా కండ్లు నెత్తికెక్కాయా అని ప్రశ్నిస్తున్నా అని దమ్ముంటే ప్రకాశ్ రెడ్డి ని రాజీనామా చేయించి నాపై పోటీ చేసి గెలిపించుకోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండా మురళికి ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ ఇస్తానని రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి పదవి ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు.ఇకనైనా ముఖ్యమంత్రి అచ్చ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను కాపాడుకోవాలి కానీ పచ్చ కాంగ్రెస్ కేడర్ను కాదు అని రేవంత్ రెడ్డికి తెలుగుదేశం పై మక్కువ తగ్గలేదని ఎద్దేవా చేశారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులను కాపాడుకోవాలని లేకపోతే అసలుకే ఎసరు వస్తుందని గుర్తు చేశారు.

# పాలిటెక్నిక్ పరిరక్షణకు కృషి చేస్తా

(భద్రాద్రి న్యూస్):

జీవో 97 విషయంలో ఉన్న అపోహలను నివృత్తి చేయాలని ఉన్నతాధికారులను కోరుతానని, పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు హన్మకొండ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో కలపడం వలన స్కిల్ యూనివర్శిటీ పరిధిలోకి తీసుకురావడం వలన పాలిటెక్నిక్ వ్యవస్థకు నష్టం జరుగనుందని ఎమ్మెల్యేకి వివరించారు. జీవో 97 రద్దు చేయాలని, శక్తి శాఖలో విలీనంచేసి స్కిల్ యూనివర్శిటీ పరిధిలోకి పాలిటెక్నిక్ వ్యవస్థను చేర్చడాన్ని ఆపేలా చూడాలని, తద్వారా పాలిటెక్నిక్ విద్య మరియు భూములు ప్రైవేటీకరణ జరుగకుండా కాపాడాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. జీవో 97 గురించి స్పష్టమైన విధివిధానాలు తెలుసుకుంటానని, పాలిటెక్నిక్ కళాశాలలకు మేలు చేయడానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాలిటెక్నిక్ ప్రతినిధుల బృందం సభ్యులకు తెలిపారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే 28 కోట్లు ప్రభుత్వం నుండి కేటాయింపజేసి 70ఏళ్ళ పాలిటెక్నిక్ కళాశాల భవన పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసానని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తూ శరవేగంగా పనులు పూర్తిచేయిస్తున్నానని, పాలిటెక్నిక్ అభివృద్ధికి తాను ఎళ్ళవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసినవారిలో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ఈసీ మెంబర్ దొడ్డిపల్లి కుమార్, కళాశాల విద్యార్థులు రాజేందర్, విఘ్నేశ్వర్, రోషిణి, అద్నాన్, కారుణ్యశివ, రోహిత్, భానుప్రకాశ్, ఉద్యోగులు శ్రీనాథ్, సర్వేష్, రజితాదేవి, శాంతరాజ్, సంపత్, స్రవంతి, అరుణక్రాంతి తదితరులు ఉన్నారు.

# అంబాల గ్రామ గొడవ: రెండు కేసులు నమోదు

(భద్రాద్రి న్యూస్):

అంబాల గ్రామానికి చెందిన బండవరం శ్రీనివాస్ కుటుంబంలో నిన్న సాయంత్రం చోటుచేసుకున్న గొడవపై పోలీసులు కేసు నమోదు చేశారు. కుటుంబంలో కొడుకు, కోడలి మధ్య జరిగిన గొడవ విషయంలో ఇరువర్గాల వారు పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులు ఇచ్చారు. ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న పోలీసులు రెండు వర్గాలపై రెండు కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ మాట్లాడుతూ ఇరువర్గాల నుండి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేశాం. రెండు కేసులలోని నిజ నిజాలను తెలుసుకోవడానికి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం. సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్నాం. దర్యాప్తు పూర్తయిన తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు.గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించవద్దని, సమస్యలుంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని సీఐ గ్రామస్తులకు సూచించారు.

# ఏజెన్సీ హక్కుల కోసం తుడుందెబ్బ సమరశంఖం






**చర్లలో విజయవంతమైన ఏజెన్సీ బంద్.. విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేత**

**5వ షెడ్యూల్, 1/70, పేసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి: తుడుందెబ్బ**

**చర్ల, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):**

ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ ప్రాంతాల సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్ చర్లలో విజయవంతమైంది. తుడుందెబ్బ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, వాణిజ్య సంస్థలను మూసివేసి బంద్‌కు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌ను, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/59, 1/70 నిబంధనలను, పార్లమెంట్ ఆమోదించిన 1996 పేసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులను కాపాడేందుకు చట్టాలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని కోరారు.

జీవో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కొత్త జీవోను వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ నియామకాల్లో జీవో నంబర్ 109 ప్రకారం 75 శాతం ఉద్యోగాలను ఆదివాసులకు కేటాయించాలని కోరారు.

1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రలను ఎంతమాత్రం సహించబోమని, ఆదివాసీల భూములు, హక్కుల పరిరక్షణ కోసం తుడుందెబ్బ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని పూనెం వరప్రసాద్ స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలపై ఆదివాసీలకున్న చట్టబద్ధమైన హక్కులను కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, మండల నాయకులు పురిటి ప్రశాంత్, కోరం మృగరాజు, సప్క మధు తదితరులు పాల్గొన్నారు.

# దేశీ శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్ల పంపిణీ




**గోల్డ్ మెడల్ సాధించిన చర్లకు చెందిన గూడపాటి విజయభాస్కర్**

**భద్రాద్రి జిల్లా**

శిక్షణ పూర్తి చేసిన ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ అందజేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన 38 మంది శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల ప్రభావాల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా అపరాలు, కూరగాయల సాగు వైపు రైతులను మళ్లించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, దేశీ శిక్షణ పొందిన ఇన్‌పుట్ డీలర్లు కృషి చేయాలని అన్నారు. రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యవంతం చేయాలని సూచించారు.

దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. గోల్డ్ మెడల్ సాధించిన గూడపాటి విజయ భాస్కర్ (చర్ల), సిల్వర్ మెడల్ సాధించిన ఆనంగి కళ్యాణ్ (చంద్రుగొండ), బ్రాంజ్ మెడల్ సాధించిన ఆవుల శివ ప్రసాద్ (చర్ల), కంటే శివరామకృష్ణ (గౌరిదేవిపేట)లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులను ఆరుతడి పంటలు, అపరాలు, కూరగాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తూ వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.డేవిడ్ జయపాల్ రావు (రిటైర్డ్ ఏడిఏ) దేశీ శిక్షణకు సంబంధించిన అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# కాంతారావుతో కయ్యం
# కాంగ్రెస్ ఖేల్ ఖతం










మొదటి పేజీ తరువాయి

బి ఆర్ ఎస్ పార్టీలో ఫైర్ బ్రాండ్ నేతల్లో ఒకరిగా పేరు ఉన్న పినపాక మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పై అధికార పార్టీ నేతృత్వంలో అక్రమంగా పెట్టిన కేసు వీగిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి షాక్ నిచ్చింది. ఒక మహిళ పట్ల కాంతారావు అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు పాల్పడ్డారని నమోదైన కేసుకు సంబంధించి సాక్షాలు లేవంటూ సాక్షాత్తు హైకోర్టు కొట్టి వేసిన నేపథ్యంలో పినపాక రాజకీయాల్లో నూతన శకానికి నాంది పలికింది. కోర్టు తీర్పు తో గులాబీ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. కాంతారావుతో కయ్యం పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అభివర్ణిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఎద్దేవా చేస్తుంది. అధికార పార్టీ ఆగడాలను నిత్యం అడ్డుకుంటూ తనదైన శైలిలో ప్రశ్నిస్తూ వస్తున్న రేగపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆయనపై పెట్టిన కుట్రపూరితమైన కేసుతో మరింత దిగజారి పోయిందని విమర్శిస్తున్నారు తప్పుడు కేసులు పెట్టడం వల్ల కాంగ్రెస్ పార్టీకి ఒరిగేది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా రేగా కాంతారావు పై పెట్టిన లైంగిక వేధింపులు కేసు రాజకీయంగా సంచలనం రేపింది గులాబీ పార్టీలో ఒక ముఖ్యమైన నేతగా కాంగ్రెస్ పార్టీ తీరును ఎండ కట్టడంలో వెనక ముందు ఆలోచించని ఫైర్ బ్రాండ్ నాయకునిగా చలామణి అవుతున్న కాంతారావుకు బిఆర్ఎస్ పార్టీ ఆది నుండి వెన్నుదన్నుగా నిలిచింది రాజకీయ కుట్రలో భాగంగానే కేసు పెట్టారని న్యాయమే గెలుస్తుంది అంటూ మొదటి నుండి చెప్పుకొస్తున్న బి ఆర్ ఎస్ కు కోర్టు తీర్పు కొండంత బలాన్ని ఇచ్చింది. ఈ కేసు వ్యవహారంలో అటు కాంగ్రెస్ ఇటు కారు పార్టీల మధ్య సోషల్ మీడియాలో ఒక పెద్ద యుద్ధమే జరిగింది కాంతారావు లక్ష్యంగా తీసుకుని కాంగ్రెస్ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు ఈ నేపథ్యంలో కోర్టు తీర్పు రావడంతో సోషల్ మీడియా డొల్లతనం బయటపడింది వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా సోషల్ మీడియాని రాజకీయ పక్షాలు వినియోగించుకుం టున్నట్లు స్పష్టమైనది. కాగా కాంతారావు వ్యవహారంలో కోర్టు ఇచ్చిన తీర్పు నియోజకవర్గంలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి గులాబీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగింది కాంతారావు ఇరికిచ్చేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలు కుయుక్తులు తప్పుడు వ్యవహారాలకు విరుద్ధంగా కాంతారావుకు ఊరట లభించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.